# కాకినాడ ఫీల్డ్ ట్రిప్ అనుభవాలు అనుభూతులు

మంచు తెరల్ని తొలుచుకుంటూ...

మబ్బుల్ని విడగొడుతూ...

పారే  పంట కాలువ నీళ్లు...

ఏపుగా పెరిగిన కొబ్బరి చెట్లు..

పోటీ పడుతూ పెరుగుతున్న పచ్చని పైరులు...

ఊపొచ్చే పాటల బీట్లు..

బీటుకు తగినట్టు డాన్సులు....

******

అప్పుడే అత్తిలా....

డ్రైవర్ కూడా తగ్గనన్నట్టు..

బస్సునూ విసురుగా తోస్తున్నాడు....

రోషమున్న కుర్రాళ్ళ కోసం

వాషింగ్టన్ వదిలేసొచ్చిన రింగ పిల్ల పాట

హుషారుగా రెచ్చ గొడుతుంటే......

చూపులతో గుచ్చి గుచ్చి చంపకే మేరే హయ్,

ఇప్పటికింకా నా వయసు నిండా పదహారే...

పాటలు జోరుగా హుషారుగా

చలికి  తెల్లని మంచు దుప్పట్లు కప్పుకున్న పొలాలు

కోటి మాటలు చెప్పుకున్నా...

కోనసీమ అందాల ముందు దిగదుడుపే....

కొబ్బరి తోటల మధ్యలో రొయ్యల చెరువు

ఆ మధ్యలో అరిటాకు తోటలు...

ఓ అడుగు భూమిని కూడా వృధాగా పోనిచ్చినట్టు కనపడదు....

******

ఆ.. ఆ ఆ... నా మాటే వింటారా నేనడిగిందిస్తారా....

చీటికీ మాటికీ చెయ్యేస్తూ....

అంతే అలజడి రేపే పాట చెవుల్లోకి చొచ్చుకెళ్తూ.....

అప్పుడే నాటిన వరిమల్లు ఓ వైపు...

తొక్కేస్తూ ఆహారం కోసం వెతుకులాతున్న కొంగలు మరోవైపు

*****

వైనతేయ గోదావరి పాయ బ్రిడ్జ్ పై ఫోటో ఓ విశాల అనుభూతి
పవిత్ర గోదావరి వైనతేయ పాయ దగ్గర పదిలపరచుకున్న చిత్రం
ముమ్మిడివరం మీదుగా యానం....
బ్రిడ్జి చూస్తే అలా స్కేల్ పెట్టినట్లు చూస్తూ ఉండి పోవాల్సిందే....
కింద సముద్రాన్ని తలపిస్తున్న నీళ్ల సమూహం..
పెద్ద చిన్న పడవల స్వైర విహారం...
కనపడని పెద్దపెద్ద చేపల గుంపులు....
రెండు చేతులు పైకి ఎత్తి ఆశీర్వదిస్తున్నట్లున్న
జీసస్ బొమ్మ ఒకవైపు
విశాలంగా పరచుకున్న నది పాయ మరోవైపు
******
కోనసీమలో కొనసాగుతున్న ప్రయాణంలో
చిత్ర విచిత్రమైన ఊర్ల పేర్లు
అందులో  పెనుమంట్ర ఒకటి,
అన్నం పల్లి మరొకటి...
పశువుల్లంక ఇంకొకటి
పెను మంట రా బాబు అనిపించే పెనుమంట్రా...
అన్నం ఒక మెతుకైనా దొరుకుతుందా అనిపించే ఓ అన్నం పల్లి...
పశువులు  పరిగెడుతూ గుంపులు గుంపులుగా
దర్శనమిచ్చే పశువుల లంక
******
మధ్యాహ్న భోజనం సూపర్
వెంకన్న బాబుకు తప్పనిసరిగా కృతజ్ఞతలు చెప్పి తీరాల్సిందే
తక్కువ బడ్జెట్లో మంచి భోజనం
స్వీట్ చికెన్ బిర్యాని వైట్ రైస్ పన్నీర్ కర్రీ
గోంగూర పచ్చడి సాంబారు ప్రైమ్స్ ఇన్ని చేయించాడు
మంచి ఆకలిగా ఉన్నప్పుడు ఇవన్నీ  అశ్వాదించాము
*****
మడ అడవులను గురించి పుస్తకాలలో
చదవడమే గాని ఎప్పుడూ చూసినది లేదు
తీరం,అడవి, నీళ్ల కాలువ,మళ్లీ చెట్లు, తర్వాత ఎంట్రెన్స్....

మడ అడవుల్లో చెట్ల మధ్య కర్రవంతెన మాత్రం భలే ఉంది.
దోమలు మాత్రం భయంకర ము
రక్తాన్ని పీల్చి పీల్చి మనుషుల్ని పిప్పి చేస్తాయి.
కోతులు ఫోన్లు లాక్కెళ్లుతాయి – హెచ్చరిక
పొరపాటున ఫోన్లు అయితే ఎవరిదీ లాక్కెల్ల లేదు కానీ
పాపం సరదాగా ఐస్ క్రీమ్ తిందామనుకొని
మంచి ఐస్ క్రీమ్ కొనుక్కొని భార్యాభర్తలు ఇద్దరు తింటూ ఉంటే
కోతి ఐస్ క్రీమ్ ను చటుక్కున లాక్కెళ్ళిపోతే
బిక్క మొహం వేసుకుని,వాళ్ళ ఆయన వెనక వెళ్లి
ఏడుస్తూ దాక్కున్న దృశ్యం...
తలుచుకుంటే నవ్వు ఆగదు..
బహుశా కొత్తగా పెళ్లయిన భార్యాభర్తలు కావచ్చు
*****
ఆ వెంటనే మన సంజయ్ గాడు వచ్చాడు.
ఓ చిన్న కోతి పిల్ల కుర్రు మని అనంగానే
వీడు భయపడటం చూసినా నాకు నవ్వు ఆగలేదు
పొరపాటున.... అనుకుందేమో
వీడి బట్టలు చూసి
******
కాకినాడ బీచ్ విశేషాలు ఒకటా రెండా...
పొంగుతూ ఎగిసిపడే అలలు..
తీరం తాకాలనే ఆరాటం...
సరిహద్దు ఇసుకతో నిత్య పోరాటం...
అయినా ఆపని ప్రయత్నం...
సువిశాల సముద్రం నేర్పే పాఠాలెన్నో
సుదూరంగా మసగ్గా కనిపించే లైట్స్
వద్దన్నా లోపలికెళ్లి ఈత ఆడాలనే ఉత్సాహం,
పాదాలకు నీళ్లు తాకగానే భయంతో కెవ్వు కేకలు
గుర్రపు స్వారీ,ఒంటెక్కి దిగడం
ఇన్ని చూసి దగ్గరున్న యుద్ధ నౌకనుచూడలేకపోయామనే బాధ
*****

అన్నీ వింతలే విద్యార్థులకు,
టైం అయిపోతుంది త్వరగా
రండి అని పిలిసినా కదలని పిల్లలు..
ఎట్టకేలకు  ఆలస్యం అయినా తిరుగు ప్రయాణం ప్రారంభం
టైమ్ ఎంతయినా  పర్లేదు
ఇలాంటి రోజు మళ్ళీ రాదని అత్యాశ
ఆనందాన్నంతటిని ఈ రోజే ఒడిసి పట్టుకోవాలనే తాపత్రయం
******
ఈ లోపు ఇంటి నుండి ఫోన్స్ పిల్లలకు
బయలుదేరామంటూ,
ఆలస్యం అవుతుందంటూ రిప్లైలు
ఊపందుకున్న ఉత్సాహం,
కేరింతలు, కేకలు,డాన్సులతో కోలాహలం సృష్టించారు.
పాట ఆపినా కోపమే నచ్చని పాట వచ్చినా కోపమే
డ్రైవర్ మీదకి అమాంతం వెళ్ళిపోతారు
ఒకటి రెండు చిన్న చిన్న అసౌకర్యాలు ఉన్నప్పటికీ
మొత్తంగా ఫీల్డ్ట్రిప్ మాత్రం అద్భుతమైన అనుభూతులు కలిగించింది.
**అనుభవం ఓ జీవిత కాలం పాటు జాగ్రత్తగా భద్రపరచుకోవాల్సిన  ఆయుధం**
**అనుభూతి నిత్యం మనలో తాజాదనం నింపే ఔషదము**
**మనిషి సహజంగా సమూహంలో ఏకాంతం**
**ఏకాంతంలో సమూహం కోరుకుంటాడు**
**సమూహంగా చేసే ఏ పనికైనా శక్తి ఎక్కువ**
**శక్తే కాదు బలం, ధైర్యం,ఐక్యత,.. ఇలా అన్నీ ఎక్కువే**
అలాంటి గొప్ప అనుభవం అనుభూతి పదిల పర్చుకునే అవకాశాన్ని కల్పించిన
మాన్యులు మా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.నిర్మల కుమారి గారికి
ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ......
పెద్ద డిపార్ట్మెంట్ కామర్స్ వారి బృందానికి
ప్రాముఖ్యమైన విద్యార్థి సమూహానికి
అందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ...

- డా. జీవిఆర్